

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 09-10-2024 | సంపుటి - 20 సంచిక -178 రూ : 4 పేజీలు: 8




## కొలువుల పండుగ

**DSC - 2024**

**11,062 ఉపాధ్యాయ నియామకాలు**

**తేదీ**
09 అక్టోబర్, 2024
04:00 PM

**వేదిక**
ఎల్బీ స్టేడియం,
హైదరాబాద్



నియామక పత్రాలు అందజేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి
**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి** గారు

## ప్రజాపాలనలో నెరవేరుతున్న యువత కలలు

**6,956** — 31 జనవరి, 2024
నర్సింగ్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు

**441** — 07 ఫిబ్రవరి, 2024
సింగరేణిలో కారుణ్య నియామకాలు

**13,444** — 14 ఫిబ్రవరి, 2024
పోలీస్, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, జైళ్ల శాఖ

**1,997** — 15 ఫిబ్రవరి, 2024
లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, పీజీటీలు

**5,192** — 04 మార్చి, 2024
లెక్చరర్లు, టీచర్లు, మెడికల్ సిబ్బంది

**687** — 26 సెప్టెంబర్, 2024
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు

**1,635** — 06 అక్టోబర్, 2024
లైబ్రేరియన్లు, పీఈటీలు, ఏఈఈలు, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు

**కొలువుల తెలంగాణ.. యువత భవితకు చిరునామా!**

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# గరుడ వాహనంపై గోవిందుడు తిరుమల

: విశ్వపతి శ్రీవేంకటేశ్వరుడు గరుడునిపై మంగళవారం అంగరంగ వైభవంగా ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు.

రాత్రి 6:30 గంటలకు ఆరంభమైన ఈ వాహన సేవ లక్షలాది మంది భక్తుల సమక్షంలో అర్ధరాత్రి వరకు సాగింది. గరుడ వాహనంపై దేదీప్యమాన కాంతులతో ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తకోటిని మలయప్ప అనుగ్రహించారు.

ఈ సేవలో గర్భాలయ మూలమూర్తికి అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, సహస్ర నామ కాసులమాల, సుదర్శన చక్రమాల, మూలవిరాట్ పురాతన బ్రాస్‌లెట్ వంటి ఎన్నెన్నో విశేష ఆభరణాలు, శ్రీవిల్లి పుత్తూరు ఆండాళ్ తులసి, పుష్పమాల, చెన్నై నూతన ఛత్రాలను మలయప్పకు అలంకరించారు. భక్తకోటి గోవింద నామస్మరణతో తిరుమల క్షేత్రం భక్తిభావంతో నిండిది.

గరుడ వాహనం ముందు భక్త బృందాల భజనలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల వేషధారణలు, నగర సంకీర్తనలు విశేషంగా అలరించాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం మంగళవారం శ్రీవారు మోహిని అవతారంలో దర్శనమిచ్చారు. తిరుమలలో బుధవారం శ్రీవారి స్వర్ణ రథోత్సవం (రథరంగ డోలోత్సవం) జరగనుంది. సాయంత్రం 4 గంటల నుంచి ఆలయ పురవీధుల్లో స్వర్ణ రథంపై స్వామివారు ఊరేగనున్నారు.

కిక్కిరిసిన తిరుమలగిరులు

గరుడ వాహన సేవ దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఈ వాహన సేవలో స్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచే గ్యాలరీల్లో పడిగాపులు కాశారు. ఉదయం మోహినీ వాహన సేవలో పాల్గొన్న భక్తులే ఎక్కడికక్కడ గరుడవాహన సేవ కోసం నిరీక్షించారు. 2 లక్షల మంది కూర్చునే విధంగా సిద్ధం చేసిన గ్యాలరీలు మధ్యాహ్నం 1 గంటకే నిండిపోయాయి.

# కాంగ్రెస్‌కు నో ఎంట్రీ బోర్డు!

(మొదటి పేజీ తరువాయి)

పన్నిందని ఆరోపించారు. చివరికి ఎన్నికల కమిషన్ వంటి సంస్థపై కూడా నిందలు వేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ కులగణన పేరుతో ప్రజల మధ్య చీలిక తెచ్చేందుకు, ఎస్సీ, ఎస్టీలను, రైతులను, యువతను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. కానీ, హరియాణా ప్రజలు కాంగ్రెస్ దేశవ్యతిరేక చర్యలను తిప్పికొట్టేలా తీర్పునిచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తలు పూర్తి అంకితభావంతో ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ, అభివృద్ధి అజెండాను ప్రజల వద్దకు తీసుకెళ్లటం వల్లే హరియాణాలో చరిత్రాత్మక విజయం దక్కిందన్నారు. ఇక జమ్ముకశ్మీర్ ఫలితం..

భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సాధించిన విజయమన్నారు. అక్కడ బీజేపీ అత్యధిక ఓట్లు సాధించిందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలోనూ సుదీర్ఘకాలం ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ.. ఇతర పార్టీలపై ఆధారపడే పరాన్నజీవిగా మారిందని, చివరికి ఆ పార్టీలనే మింగేస్తుందని ధ్వజమెత్తారు. జమ్ముకశ్మీర్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న నేషనల్ కాన్ఫరెన్స్ కూడా.. హస్తం పార్టీ కారణంగా తమ అవకాశాలు ఎక్కడ దెబ్బతింటాయోనని భయపడిందన్నారు. కాగా, హరియాణాలో బీజేపీ గెలుపు కోసం అలుపెరగకుండా శ్రమించిన కార్యకర్తలందరికీ అభినందలు తెలియజేస్తున్నానని 'ఎక్స్'లో మోదీ పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్లో అధికారం సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్కు అభినందనలు తెలిపారు. అయితే, ఆ పార్టీ భాగస్వామ్యపక్షం కాంగ్రెస్‌ను మాత్రం తన ట్వీట్లో ప్రస్తావించకపోవటం గమనార్హం. జమ్మూకశ్మీర్లో బీజేపీ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. హరియాణా ప్రజలు మోదీ నాయకత్వంలో అభివృద్ధి ఎజెండాను విశ్వసించి బీజేపీని గెలిపించారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

*** హరియాణా ఫలితాన్ని ఊహించలేదు: ఖర్గే**

హరియాణాలో ఫలితం ఇలా వస్తుందని తాము ఊహించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అయితే ప్రజాతీర్పును శిరసావహిస్తామని, ఫలితాలపై విశ్లేషణ చేసుకుంటామని 'ఎక్స్'లో పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్‌లో మాత్రం బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారని అన్నారు. కాగా, ఈ ఓటమి తమకు గుణపాఠం నేర్పిందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్నారు. ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దని, ఎన్నికల సమయంలో అతివిశ్వాసం పనికిరాదని, ప్రతి ఎన్నికను, ప్రతి స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగానే భావించాలని ఆయన పార్టీ నేతలనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# 'మేడిగడ్డ'పై తుది నివేదిక ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

వల్ల కొన్ని పరీక్షలను మాత్రమే నీటిపారుదల శాఖ పూర్తి చేయగలిగింది. వాటికి సంబంధించిన నివేదికలను అధికారులు ఢిల్లీకి వెళ్లి ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి అందజేశారు.

సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ మేడిగడ్డ బరాజ్ కు పరీక్షలు నిర్వహించి అందించిన నివేదికను సైతం ఎన్డీఎస్ఏకు ఇటీవల అప్పగించారు. శాశ్వత పునరుద్ధరణ చర్యలపై తుది నివేదికను అందజేయాలని రాష్ట్ర అధికారులు కోరగా, మిగిలిన పరీక్షలను సైతం పూర్తి చేసి నివేదికలు సమర్పిస్తేనే తుది నివేదిక ఇస్తామని ఎన్డీఎస్ఏ అధికారులు తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారుల విజ్ఞప్తుల కు ఎన్డీఎస్ఏ యంత్రాంగం స్పందించకపోవడంతో స్వయంగా ఢిల్లీ వెళ్లాలని మంత్రి ఉత్తమ్ నిర్ణయించారు. మంగళవారం సచివాలయంలో ఆయన నీటిపారుదల శాఖ ఈఎన్సీలు అనిల్కుమార్, నాగేంద్రరావు, హరిరామ్లతో సమావేశమయ్యారు.

**మేడిగడ్డకు ప్రత్యామ్నాయాలు..**

గోదావరికి ఉపనది అయిన వార్ధాపై బరాజ్‌తోపాటు ప్రాణహితపై తమ్మిడిహట్టికి దిగువన రబ్బర్ డ్యామ్ కట్టాలన్న ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ రెండింటి నీళ్లను గ్రావిటీ ద్వారా సుందిళ్ల బరాజ్‌కు తరలించి అక్కడి నుంచి ఎల్లంపల్లి బరాజ్‌లోకి పంపింగ్ చేయాలని యోచిస్తోంది. మేడిగడ్డ బరాజ్‌కు ప్రత్యామ్నాయంగా ఈ రెండు బరాజ్‌లు ఉపయోగపడనున్నాయి. మేడిగడ్డకు వెంటనే శాశ్వత మరమ్మతులు సాధ్యం కాకుంటే ప్రత్యామ్నాయాలుగా వాటిని నిర్మించే అంశంపై ఎన్డీఎస్ఏతో సమావేశం అనంతరం ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

**మూసీ కాల్వలకు సత్వర అనుమతులు..**

నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన బునాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ పనులకు పరిపాలనా అనుమతులు పొందాలని అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. పాలమూరురంగారెడ్డి, సీతారామ, డిండి, దేవాదుల తదితర ఎత్తిపోతల పథకాల పెండింగ్ భూసేకరణను వేగంగా పూర్తి చేయాలన్నారు. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) పరిధిలోని సాంకేతిక సలహా మండలి పరిశీలనలో ఉన్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు డీపీఆర్‌కు వెంటనే ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మక్కసాగర్ బరాజ్ నిర్మాణం విషయంలో ఛత్తీస్‌గఢ్‌తో నెలకొన్న వివాదాన్ని పరిష్కరించుకొని ఎన్ఓసీ పొందడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

**త్వరగా ఇంజనీర్లకు పదోన్నతులు**

నీటిపారుదల శాఖలో ఇంజనీర్ల పదోన్నతులపై మంత్రి ఉత్తమ్ అధికారులతో చర్చించారు. పదోన్నతులపై హైకోర్టులో కేసు సోమవారం కొలిక్కి వచ్చే అవకాశముందని అధికారులు ఆయనకు వివరించారు. ఆ వెంటనే ఇంజనీర్లకు పదోన్నతులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సీఎం రేవంత్‌రెడ్డి మాదిగల వ్యతిరేకి

రవీంద్రభారతి, అక్టోబర్ 8 : ఎస్సీ వర్గీకరణను అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డి మాదిగల వ్యతిరేకిగా మారారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా టీచర్ పోస్టులను ప్రభుత్వం ఎలా భర్తీ చేస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాలలకు అనుకూలంగా ఉంటూనే మాదిగలను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ కచ్చితంగా అమలు చేసి తీరుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్.. ఆ దిశగా చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తీరును నిరసిస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ప్రతి జిల్లాలో అంబేద్కర్ విగ్రహాల నుంచి నల్లజెండాలతో ర్యాలీలుగా బయల్దేరి కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు.

# 'ఫ్రీ హోల్డ్' అన్నీ సక్రమమే!

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి అవకతవకలు జరగలేదని డిప్యూటీ కలెక్టర్ల కమిటీ నిగ్గు తేల్చింది. దే నివేదికను జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి పంపించింది. భూములపై విచారణకు వెళ్లిన డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు అక్కడ పరిస్థితిని చూసి షాక్ అయ్యారు. ముందుగా వీరికి చెప్పి పంపిన పద్ధతి వేరు, గ్రామంలోకి వెళ్లిన తర్వాత పరిస్థితి వేరుగా కనిపించింది. గ్రామంలో అడుగడుగునా విచారణ చేసిన డిప్యూటీ కలెక్టర్ల బృందానికి అక్రమాలు జరిగినట్టు ఒక్క ఫిర్యాదు కూడా అందలేదు. దీంతో డిప్యూటీ కలెక్టర్లు అయోమయంలో పడ్డారు.

**బెడిసికొట్టిన గోబెల్స్ ప్రచారం**

ఫ్రీ హోల్డ్ పేరిట పేదల భూములను బలవంతంగా లాక్కున్నారని చేసిన గోబెల్స్ ప్రచారం కమిటీ విచారణతో బెడిసికొట్టినట్టు అయ్యింది. అధికారం చేపట్టిన తర్వాత కూటమి ప్రభుత్వం ఎంతో హడావుడిగా ఫ్రీ హోల్డ్ భూములకు సర్టిఫికెట్ల జారీకి బ్రేకులు వేసి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలుపుదల చేశారు. అంతేకాకుండా ఈ భూముల కొనుగోలు, ఇతర లావాదేవీలపై విచారణ చేయాలని నిర్ణయించి విచారణ కమిటీలను నియమించారు.

మొత్తం నాలుగు మండలాల్లో జరిగిన ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్ల జారీపై జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విచారణ ముమ్మరంగా కొనసాగింది. ఒక్కో మండలానికి ఒక డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి చేత విచారణ చేపట్టారు. వీరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, అవకతవకలపై ప్రశ్నించారు. భూముల కోసం ఎవరైనా ఇబ్బందులు పెట్టారా? అని అడిగారు. ఎక్కడా ఫిర్యాదులు రాలేదు.

గ్రామ సభలో చెప్పలేకపోతే తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి చెప్పవచ్చని డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు చెప్పడం విశేషం. అయినా ఎవరూ ముందుకు రాలేదు. వచ్చిన ఫిర్యాదుల్లో లీగల్ హెయిర్ (కుటుంబ సభ్యులు) అయిన తమకు డబ్బులు ఇవ్వకుండా తీసుకున్నారని, ఈ భూముల్లో తమకూ వాటా ఉందని, న్యాయం చేయాలనే ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్లు తలలు పట్టుకున్నారు.

**పేదల భూములకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హక్కులు**

పేదల భూములకు హక్కులు కల్పించాలని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్ణయించింది. డీ పట్టా భూములకు హక్కులు కల్పిస్తూ ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు జీవో 596 జారీ చేసింది.

2002 సంవత్సరానికి ముందు మంజూరు చేసిన డీ పట్టా భూములకు హక్కులు కల్పించడమే జీవో ముఖ్య ఉద్దేశం. హక్కులతో పాటు రిజిస్ట్రేషన్లు చేసి పేదలకు అందించేందుకు అప్పట్లో శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత జీవనాధారం కోసం భూమి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పించారు.

**609 ఎకరాలు ఫ్రీ హోల్డ్**

ఈ జీవో ప్రకారం జిల్లాలో 609 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. వీటిలో 190 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేశారు. అయితే ఈ ప్రక్రియపై టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఎన్నికలకు ముందు తీవ్ర ఆరోపణలు చేశారు. పేదల భూముల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హడావుడిగా ఫ్రీ హోల్డ్ ప్రక్రియను నిలిపివేసింది. స్వయంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఈ భూములను పరిశీలించి వెళ్లారు. తాజాగా డిప్యూటీ కలెక్టర్ల కమిటీ కూడా ఫ్రీ హోల్డ్, రిజిస్ట్రేషన్ చేసిన భూముల రికార్డులతో పాటు యజమానులను కలిసి విచారించారు.

ఇందులో ఆనందపురం మండలంలో 407.77 ఎకరాలు, పద్మనాభంలో 129.60 ఎకరాలు, పెందుర్తిలో 20.04 ఎకరాలు, భీమిలిలో 52.51 ఎకరాలు ఉన్నట్టు గుర్తించారు. వీటిలో ఎటువంటి అవకతవకలు, అక్రమాలు జరిగినట్టు నిర్ధారణ కాలేదు. దీంతో కమిటీ ఇదే విషయాన్ని జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలిసింది.

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

రవాణా శాఖ, పీఆర్, ఆర్డీ ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. తొలి విడతలో ప్రయోగాత్మకంగా సీఎం సొంత జిల్లా మహబూబ్నగర్, రవా ణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీంనగర్లోని మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు.

తొలుత 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయనున్నారు. వాటి నిర్వహణ కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు తదితర అంశాలన్నింటితో సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నది. సమావేశంలో రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ తీరంలో విదేశీ యుద్ధనౌకలు

విశాఖ సిటీ: విశాఖ తీరంలో మలబార్2024 విన్యాసాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ విన్యాసాల కోసం భారత నౌకాదళంతో పాటు యునైటెడ్ స్టేట్స్ నేవీ (యూఎస్ఏ), జపాన్ మారీటైమ్ సెల్ఫ్‌డిఫెన్స్ ఫోర్స్ (జేఎంఎస్‌డీఎఫ్)తో పాటు రాయల్ ఆస్ట్రేలియన్ నేవీ (ఆర్ఏఎన్) యుద్ధనౌకలు మంగళవారం విశాఖ చేరుకున్నాయి.

మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు హార్బర్, సీ ఫేజ్‌లలో రెండుదశల్లో విన్యాసాలు జరగనున్నాయి.

బుధవారం నాలుగు దేశాల నౌకాదళాధిపతులు ఈ విన్యాసాలకు హాజరుకానున్నారు. తొలిదశలో హార్బర్ ఫేజ్‌లో ఈ నౌకాదళ కీలకాధికారులు సమావేశమై పలు అంశాలపై చర్చించనున్నారు. సీ ఫేజ్‌లో భాగంగా యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ ఆపరేషన్స్, క్రాస్‌డెక్ ల్యాండింగ్స్, సీమ్యాన్ షిప్ విన్యాసాలు జరగనున్నాయి. గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, యుద్ధనౌకలు, జలాంతర్గాములు, ఫిక్స్‌డ్ వింగ్ ఎంఆర్‌లు, ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్స్, హెలికాప్టర్లతో సహా వివిధ భారతీయ నావికాదళ ప్లాట్‌ఫారమ్‌లు పాల్గొంటున్నాయి.

ఆస్ట్రేలియా తరపున ఎంహెచ్ 60ఆర్ హెలికాప్టర్, పీ 8 మారీటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌తో అంజాక్ క్లాస్ ఫ్రిగేట్ హెచ్ఎంఏఎస్ స్టువర్ట్ యుద్ధనౌక మోహరించింది. యునైటెడ్ స్టేట్స్ నేవీ అర్లీ బర్క్‌క్లాస్ డిస్ట్రాయర్ వార్‌షిప్ యూఎస్ఎస్ డ్యూయినీని రంగంలోకి దింపగా.. మురసమేక్లాస్ డిస్ట్రాయర్ జేఎస్ అరియాకేతో జపాన్ ఈ విన్యాసాల్లో పాల్గొంది.

# సంపూర్ణ కులగణన!

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ కమిషన్ సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేశ్కుమార్, కమిషనర్ అనితారామచంద్రన్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, లా సెక్రటరీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులగణనపై ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో అధికారులు పర్యటించి రూపొందించిన నివేదికను ప్రభుత్వానికి అందజేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రభుత్వం ఇప్పటికే బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, కులగణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. కర్ణాటక, బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన ఎలా చేశారు? ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు? ఆయా రాష్ట్రాల్లో ఎదురైన సమస్యలను ఎలా పరిష్కరించారు? తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు.

కర్ణాటకలో బీసీ కమిషన్ ద్వారా, బీహార్‌లో జీఏడీ ద్వారా, ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా సర్వేచేసిన తీరుపై చర్చ జరిగింది. ఈ మూడు రాష్ట్రాల్లోని మంచి పాలసీని తీసుకొని తెలంగాణలో అమలుచేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.

మరోవైపు ఎస్సీ వర్గీకరణకు కులగణన సర్వే నివేదిక అవసరమున్నందున, పూర్తిస్థాయిలో సమగ్రంగా కులగణన చేపట్టాలని, ఇందుకు అవసరమైన వివరాలను ఏవిధంగా సేకరించాలనే అంశంపై సమాలోచనలు చేశారు. కులగణన నివేదిక పారదర్శకంగా రూపొందించేందుకు బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖలకు సంబంధం లేకుండా జీఏడీ లేదా పంచాయతీరాజ్ లేదా రెవెన్యూ శాఖలకు ఆ బాధ్యతను అప్పగిస్తే ఎలా ఉంటుందనే విషయంపై చర్చించారు.

దీనిపై సమగ్రంగా చర్చించేందుకు రెండు, మూడు రోజుల్లో సీనియర్ మంత్రులతో కీలక సమావేశం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. కుల గణన ప్రక్రియను సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని, కులగణన ప్రారంభించిన తర్వాత నెలలోగా పూర్తిచేయాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు.

# విశాఖ ఉక్కుపై శ్వేతపత్రం

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

**సమస్య పరిష్కారం నా ఒక్కడి చేతుల్లో లేదు**

**ఆల్ పార్టీ నేతలు చేసేది రాజకీయ విమర్శలే**

**ప్రధాని దృష్టికి స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్**

**రూ.73 వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు.. ముఖ్య నగరాల మీదుగా అమరావతికి బుల్లెట్ రైలు**

న్యూఢిల్లీ : 'విశాఖ స్టీల్ ప్లాంట్ విషయం నా ఒక్కడి చేతిలో లేదు. ఏం చేద్దామన్న విషయంపై మాకు సరైన స్పష్టత లేదు. ఈ అంశం విషయంలో ఆల్ పార్టీ నేతలతో మీటింగ్ పెడితే వాళ్లేం చెబుతారు? వాళ్లు రాజకీయ విమర్శలే కదా చేసేది? శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నా. అందుకే దీనిపై వైట్ పేపర్ (శ్వేతపత్రం) రిలీజ్ చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండవ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఉదయం రోడ్లు, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి.. వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌లతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చలు జరిపారు. అనంతరం ఎంపిక చేసుకున్న మీడియా బృందంతో సమావేశం నిర్వహించి, ఢిల్లీ పర్యటన వివరాలను వెల్లడించారు.



# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
PS NEWS
మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 09-10-2024 | సంపుటి - 21 | సంచిక -177 | రూ : 4 | పేజీలు: 8

# కాంగ్రెస్‌కు నో ఎంట్రీ బోర్డు!



- చాలా రాష్ట్రాలు ఆ పార్టీని కోరుకోవడంలేదు.. కుల చిచ్చు ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొట్టారు
- కార్యకర్తల వల్లే హరియాణా గెలుపు : మోదీ

న్యూఢిల్లీ, అక్టోబరు 8: దేశంలోని చాలా రాష్ట్రాల్లో ప్రజలు కాంగ్రెస్‌కు 'నో ఎంట్రీ' బోర్డు పెట్టారని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి ఆ పార్టీకి అధికారం ఇవ్వకుండా దూరం పెడుతుండడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం హరియాణా, జమ్ముకశ్మీర్ ఎన్నికల ఫలితాల అనంతరం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పలుచన చేసేందుకు కాంగ్రెస్ కుట్ర తరువాయి 2లో

# గరుడ వాహనంపై గోవిందుడు

- వేంకటేశ్వరుడికి విశేషాలంకరణతో వైభవంగా గరుడోత్సవం
- నేడు శ్రీనివాసుడికి స్వర్ణ రథోత్సవం



# 'ఫ్రీ హోల్డ్' అన్నీ సక్రమమే!



- అసైన్డ్ భూములపై నిగ్గు తేల్చిన డిప్యూటీ కలెక్టర్ల బృందం
- పేదల భూములు కాజేశారంటూ కూటమి నేతల ఆరోపణలు
- గత ప్రభుత్వంలో 609 ఎకరాలు 'ఫ్రీ హోల్డ్'
- హడావుడిగా కమిటీ వేసిన కూటమి ప్రభుత్వం
- అన్నీ సక్రమంగా జరిగాయని ప్రభుత్వానికి అధికారుల బృందం నివేదిక

మహారాణిపేట (విశాఖ): పేదల భూములు కాజేశారంటూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చేసిన ప్రకటనలు అవాస్తవాలు అని తేలిపోయింది. అసైన్డ్ భూములు, డీ పట్టా భూములకు హక్కులు కల్పించేందుకు చేపట్టిన ఫ్రీ హోల్డ్ వ్యవహారంలో తరువాయి 2లో

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

- తొలుత రెండు జిల్లాల్లో కొనుగోలు
- సమీక్షించిన మంత్రులు సీతక్క, పొన్నం



హైదరాబాద్, అక్టోబరు 8 : మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను కొనుగోలు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పనకోసం వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించింది. మంగళవారం సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో తరువాయి 2లో

# విశాఖ తీరంలో విదేశీ యుద్ధనౌకలు


2లో

# 'మేడిగడ్డ'పై తుది నివేదిక ఇవ్వండి

- ఎన్డీఎస్ఏ చైర్మన్‌ను కోరనున్న మంత్రి ఉత్తమ్
- 11న ఢిల్లీకి వెళ్లనున్న నీటిపారుదల శాఖ మంత్రి
- మేడిగడ్డకు ప్రత్యామ్నాయాలపై సర్కారు దృష్టి



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల శాశ్వత పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను సిఫారసు చేస్తూ తుది నివేదికను వెంటనే అందించాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ (ఎన్డీఎస్ఏ)కి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరోసారి విజ్ఞప్తి చేయనున్నారు. ఈ నెల 11న ఢిల్లీకి వెళ్లనున్న ఆయన... ఎన్డీఎస్ఏ చైర్మన్ అనీల్ జైన్, ఇతర అధికారులతో భేటీ కానున్నారు. ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ గతంలో అందించిన మధ్యంతర నివేదికలో చేసిన సిఫారసుల ఆధారంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బరాజ్‌లకు తాత్కాలిక మరమ్మతులు నిర్వహించింది.

అయితే ప్రభుత్వం వివిధ సాంకేతిక పరీక్షలు నిర్వహించి తమకు నివేదికలు సమర్పించాకే తుది నివేదిక ఇస్తామని ఎన్డీఎస్ఏ గతంలో స్పష్టం చేసింది. శాశ్వత పునరుద్ధరణ పనులు నిర్వహించే వరకు నీళ్లను నిల్వ చేయరాదని ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ కోరడంతో ప్రస్తుతానికి మూడు బరాజ్‌లు ఉపయోగంలోకి లేవు. మరోవైపు వర్షాలతో గోదావరిలో వరద ఉధృతి పెరగడం తరువాయి 2లో



# సంపూర్ణ కులగణన!

- బీసీ, ఎస్సీలతోపాటు అన్ని కులాల
- సంఖ్యను తేల్చే యోచనలో సర్కారు
- జీఏడీ లేదా మరో శాఖ ద్వారా కులగణన
- సీనియర్ అధికారికి కులగణన బాధ్యతలు?

హైదరాబాద్, అక్టోబర్ 8 రాష్ట్రంలో సంపూర్ణ కులగణన చేపట్టే దిశగా సర్కారు కసరత్తు చేస్తున్నది. ఎస్సీ, బీసీ కులగణన మాత్రమే కాకుండా అన్ని కులాల వివరాలను సేకరించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై మంత్రివర్గ ఉపసంఘాలు, కమిషన్లను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆయా వర్గాల జనాభా సంఖ్యను తేల్చేందుకు రెండు వేర్వేరు సర్వేలు చేపట్టే బదులు, మొత్తంగా కులగణన చేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచనలో ప్రభుత్వ ఉన్నది. ఈ నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సచివాలయంలోని ఆయన చాంబర్‌లో మంగళవారం సమావేశం జరిగింది. ఇందులో తరువాయి 2లో

# భూ వాతావరణంలోకి పీఎస్ఎల్‌వీసీ37 రాకెట్



- ఉత్తర అట్లాంటిక్‌లో కూలిపోయినట్టు అంచనా
- పీఎస్ఎల్‌వీ-సీ37 రాకెట్ పైభాగం (పాత చిత్రం)

బెంగళూరు, న్యూస్‌టుడే శ్రీహరికోట: ఇస్రో ఏడేళ్ల క్రితం ప్రయోగించిన పీఎస్ఎల్‌వీ సీ37 రాకెట్ పైభాగం (పీఎస్4) తిరిగి భూ వాతావరణంలోకి ప్రవేశించినట్లు ఆ సంస్థ మంగళవారం వెల్లడించింది.

పీఎస్4 ఈ నెల 6వ తేదీన ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో కూలిపోయిందని భావిస్తున్నట్లు యూఎస్ స్పేస్ కమాండ్ సైతం ప్రకటించింది. ప్రయోగం తర్వాత 8 ఏళ్ల లోపు రాకెట్ భూ వాతావరణంలోకి ప్రవేశించడమన్నది.. అంతర్జాతీయ అంతరిక్ష వ్యర్థాల నియంత్రణ మార్గదర్శకాలకు లోబడే ఉందని ఇస్రో తెలిపింది. 2017లో చేపట్టిన పీఎస్ఎల్‌వీ సీ37 ప్రయోగం ఇస్రో చరిత్రలోనే మైలురాయిగా నిలిచిపోయింది. ఒకేసారి 104 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి చేర్చి రికార్డు సృష్టించింది.

## దాడిలో గాయపడిన కథాల్ ను పరామర్శించిన వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య



ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్ :యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వడ్డెర సంఘం నాయకులు పీట్ల కథాల్ ను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చాడు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య. ఈనెల 5వ కడ్తాల్ టోల్గేట్ టోల్ ప్లాజా దగ్గర కథాల్ ను సంజీవ్ యాదవ్ అనుచరులు కారు ఆపి కారుపై రాళ్లతో దాడి చేసి కథాల్ ను కొట్టి కిడ్నాప్ చేసి చంపడానికి ప్రయత్నం చేసారని తక్షణమే సంజీవ యాదవ్ ని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య డిమాండ్ చేసాడు. లేని పక్షంలో ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్తామని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయకపోతే ధర్నా రాస్తారోకోలు చేస్తామని అన్నాడు.కథాల్ ను పరామర్శించిన వారిలో మహిళా అధ్యక్షురాలు డేరంగుల రూప మహేశ్వరి, యువజన అధ్యక్షులు కొమ్మరాజుల శేఖర్, శివరాత్రి వెంకటేష్, జగన్,రాము కొమ్మరాజుల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

## సంప్రదాయాలను కాపాడుకోవాలి

- **బతుకమ్మ వేడుకల్లో మంత్రి పొంగులేటి**
- **కలెక్టరేట్ నందు ఘనంగా బతుకమ్మ సంబరాలు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టిజీఈ జేఏసీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు, ఉద్యోగులు బతుకమ్మలను పేర్చి ఘనంగా సంబరాలు జరిపారు. బతుకమ్మ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో సత్తా చాటిన ముస్తాబాద్ మహిళా

**- మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం...**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: డీఎస్సీ లో ముస్తాబాద్ మండలం తేర్లుమద్ది చామంతి సత్తా చాటింది. ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకును ఆమె సాధించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 56.5% మార్కులు సాధించి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయింది. జిల్లాలో ఉన్న ఒకే ఒక్క పోస్టుకు 134 మంది అభ్యర్థులు పరీక్షలు రాయగా, పోస్ట్ కు చామంతి మొదటి ప్రయత్నంలోనే జిల్లాలో మొదట ర్యాంకు సాధించింది. దీంతో చామంతిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. తన భర్త చింతల మహేష్ ప్రోత్సాహంతో ఇది సాధ్యమైందని, ఓవైపు తన పాపను చూసుకుంటూ మరోవైపు చదువుకుంటూ, ఆన్లైన్ క్లాసులు వింటూ మొదటి ప్రయత్నంలోనే తనకు ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని చామంతి తెలిపింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆమె ఉద్యోగ ఉత్తర్వులు అందుకోనుంది.

# ప్రణాళికబద్ధంగా పత్తి కొనుగోలుకు చర్యలు

- **నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రైతులు పత్తిని మిల్లులకు తీసుకు రావాలి**

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల : ప్రణాళికబద్ధంగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో వచ్చే పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ, పత్తి పంటకు మద్దతు ధర అందేలా చూసేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వం జిల్లా స్థాయి కమిటీ నియమించిందని, మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సి.సి.ఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 42 వేల 390 ఎకరాలలో పంట వేయడం జరిగిందని, 30 వేల 28 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనా తో పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు జిల్లాలో 5 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సుద్దాల లోని కావేరి కాటన్ ఇండస్ట్రీస్, నాంపల్లి లోని లక్ష్మీనరసింహా కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లి లోని లక్ష్మీ కాటన్ ఇండస్ట్రీస్, గొల్లపల్లిలోని సప్తగిరి కాటన్ ఇండస్ట్రీస్, తాళ్లపల్లిలోని శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లీంక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. పొడుపు పింజ రకం పత్తి పంట క్వింటాల్ కి 7521 రూపాయలు మద్దతు ధర ప్రకటించామని, పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు, టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులలో పత్తి పంట అమ్మకాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు.ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. పత్తి పంట కొనుగోలు ఉపయోగించే వెయింగ్ యంత్రాల నాణ్యత పరిశీలించాలని అన్నారు. రైతులు తాము పండిచిన పత్తి పంట తేమ శాతం 8 నుంచి 12శాతం మధ్యలో ఉండేవిధంగా చూసుకొని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. పత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అగ్నిమాపక వాహనాలు ఎప్పుడైనా కొనుగోలు కేంద్రాలకు వచ్చేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా సరైన ధర కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.పత్తి పంట కొనుగోలు చేసిన 48 గంటల లోగా రైతులకు చెల్లింపులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు, మద్దతు ధర, జిన్నింగ్ మిల్లుల ఏర్పాట్లుపై ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, లీగల్ మెట్రాలజీ అధికారి రూపేష్ కుమార్, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి డి.ప్రకాష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, డిఎం సివిల్ సప్లై రజిత, సీసీఐ అధికారి శక్తి వేల్, ఏఎంవీఐ రజనీ దేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యదర్శిలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్

- **ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**




ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల :క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, యువతకు క్రీడలపై ఆసక్తి, నైపుణ్యం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. యువతను ప్రేరేపించి, క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి టార్చ్ రిలే రాలీని రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 03వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ప్రారంభించగా జిల్లా కేంద్రానికి మంగళవారం చేరుకోగా, సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్తో కలిసి జెండా ఊపి సీఎం కప్ టార్చ్ రాలీని ప్రారంభించారు.గాంధీ చౌక్ వరకు కొనసాగించారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. యువత జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి, పతకాలు సాధించేలా శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఒలింపిక్స్ లో స్వర్ణం ఇతర పతకాలు సాధించేలా శిక్షణ ఇప్పించేందుకు హైదరాబాద్ గచ్చిబౌలిలో అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసి, దానికి శివసేన రెడ్డిని నియమించారని పేర్కొన్నారు. యువతకు క్రీడల పై ఆసక్తి, నైపుణ్యం పెంచేలా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఉత్తమ ప్రతిభ చూపే క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1 స్థాయి ఉద్యోగాలు ఇస్తున్నదని తెలిపారు. క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దారుడ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. యువత పెడదారి పట్టకుండా గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు ఇచ్చారు. వేములవాడలో స్టేడియం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ముందుగా మండల కేంద్రాల్లో ఓపెన్ జిమ్ల ఏర్పాటుకు నిధులు ఇచ్చానని గుర్తు చేశారు. రెండో దశలో గ్రామాల్లో, మూడో దశలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ.రాందాస్, యువతీ యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కుల అందజేత



తిరుమలగిరి, ప్రజాస్ఫూర్తి : తిరుమలగిరి మండల మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జాజిరెడ్డిగూడెం , మద్దిరాల, నూతనకల్, తుంగతుర్తి మండలాలకు సంబంధించిన 30 లక్షలు విలువ చేసే 80 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మందుల సామేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంక రి జనార్ధన్, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిలాల్, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా దేవి నవరాత్రుల పూజలు

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ :దేవీ నవరాత్రుల



ఉత్సవాలలో భాగంగా మంగళవారం జగద్గిరిగుట్ట నాయకుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి జగద్గిరిగుట్ట లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: విద్యానగర్ కాలనిలోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపి రఘురాం రెడ్డి, తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ పాల్గొని గౌరీ దేవికి బతుకమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పువ్వులను దైవంగా భావించి గొప్ప సంస్కృతి తెలంగాణకు మాత్రమే సాధ్యమని, ఈ పండగ ద్వారా ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే గొప్ప పండగ అని, భావితరాలకు మన ఆచార సాంప్రదాయాలు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా ఆహుతులతో కలిసి మహిళలకు బహుమతులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పూకంటి గోపాల్ రావు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, జేవీఎస్ చౌదరి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మేరెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ గడ్డలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం


ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం పంజాబ్ గడ్డ ఎనిమిదో వార్డులో గత నాలుగు సంవత్సరాల నుండి లో వోల్టేజీ విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న స్థానికులు సమస్యను గుర్తించి స్థానిక కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కొత్తగూడ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే ప్రజల ఇబ్బందులను గుర్తించి లో వోల్టేజ్ సమస్యను తీర్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించిన వెంటనే మంగళవారం 8వ తారీఖున 8వ వార్డులో యుద్ధ ప్రాతిపదికలపై త్రీ పేస్ విద్యుత్తు లైనులు పునరుద్ధరించి విద్యుత్ సమస్యను పరిష్కరించిన అధికారులు , వార్డ్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆల్కహాల్‌పై కంట్రోల్ తప్పుతున్నారా?.!



మద్యం విపరీతంగా తాగడం వల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అది మెదడును తీవ్రంగా ప్రభావితం చేస్తుందంటున్నారు. ఆల్కహాల్ వల్ల మెదడులోని ఐదు ముఖ్యమైన ప్రాంతాలు ప్రభావితమవుతున్నాయి. అవేంటో తెలుసుకుందాం.





## న్యూరో ట్రాన్స్ మీటర్ యాక్టివిటీ

న్యూరోట్రాన్స్‌మీటర్లు మెదడులోని నరాల సందేశాల మార్పిడిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆల్కహాల్ ఈ న్యూరోట్రాన్స్‌మీటర్ల పనితీరును మారుస్తుంది. ఇది ఆలోచనా శక్తిని తగ్గిస్తుంది.

## మెదడు నిర్మాణం

అతిగా మద్యం తాగడం వల్ల మెదడు నిర్మాణంలో మార్పులు వస్తాయి. ఇది మెదడు కణజాల పరిమాణాన్ని తగ్గిస్తుంది. ద్రవంతో నిండిన మెదడు జఠరికల పరిమాణాన్ని పెంచుతుంది. ఫలితంగా వ్యక్తి ఆలోచనా సామర్థ్యం బలహీనపడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది.

## న్యూరోకెమికల్ అసమతుల్యత

ఆల్కహాల్ ఎక్కువ తీసుకోవడం వల్ల న్యూరోట్రాన్స్‌మీటర్ల సున్నితమైన సమతుల్యత దెబ్బతింటుంది. ఈ అసమతుల్యత డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక వ్యాధులకు దారితీస్తుంది. అలాగే ఇది స్వీయ నియంత్రణను తగ్గిస్తుంది.



## మెసోలింబిక్ మార్గం

ఆల్కహాల్ డోపమైన్ స్థాయిలను పెంచడం ద్వారా మెదడు మెసోలింబిక్ వ్యవస్థను సక్రియం చేస్తుంది. ఇది ఆనందం ఉద్దీపన అనుభూతిని కలిగిస్తుంది. కాలక్రమేణా ఈ రివార్డ్ మార్గాలు పదేపదే మద్యం తాగడంతో సున్నితంగా మారతాయి.

## మెదడు పనితీరు

ఆల్కహాల్ సమస్య పరిష్కారానికి తీసుకునే చర్యలను ప్రభావితం చేస్తుంది. ఇది సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. రిస్క్ తీసుకునే ప్రవర్తనను పెంచుతుంది.

---

# పిల్లలు హైట్ పెరగాలంటే..

ప్రస్తుత జనరేషన్‌లో తల్లిదండ్రులు తమ పిల్లల గురించి చాలా శ్రద్ధ తీసుకోవాలి. వారు పుట్టినప్పటి నుంచి పెరిగేదాకా జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. కొంతమంది పిల్లలు వయసుకు తగ్గట్లుగా హైట్ పెరగరు. దీనికి అనేక కారణాలు ఉంటాయి. ముందుగా పిల్లలకి సరైన పోషకాహారం లభిస్తుందో లేదో గమనించాలి. పోషక విలువలు అందించకపోతే బిడ్డ ఎదుగుదల ఆగిపోతుంది. ఈ రోజుల్లో పిల్లలు ఫాస్ట్, జంక్ ఫుడ్స్ తినడానికి ఇష్టపడుతున్నారు. కానీ ఇవి ఆరోగ్యానికి మంచిది కాదు. పిల్లలు హైట్ పెరగడానికి కొన్ని ఆహారాలు అందించాలి.





**పాలు**

పాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయి. పాలు సంపూర్ణ ఆహారం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్ పిల్లల ఎముకలు, కండరాల అభివృద్ధికి తోడ్పడతాయి. పిల్లలకు ఉదయం సాయంత్రం పాలు తాగేలా చూసుకోవాలి.

**గ్రీన్ లీఫీ వెజిటబుల్స్**


కొంతమంది పిల్లలు ఆకు కూరలు తినడానికి ఇష్టపడరు. బదులుగా ఆయిల్, జంక్ ఫుడ్‌ను ఇష్టపడతారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆకుపచ్చ కూరగాయలను తినిపించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇందులో ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె ఉంటాయి. ఇవి పిల్లల ఎత్తును పెంచడంలో సాయపడుతాయి.

**పండ్లు**


అన్ని వయసుల వారు పండ్లు తినమని సలహా ఇస్తారు. ఎందుకంటే ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రోజు నుంచే పిల్లలకు పండ్లు తినిపించడం అలవాటు చేయండి.

**గుడ్డు**

గుడ్లలో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. పిల్లలకు అల్పాహారంలో ఉడికించిన గుడ్లను తప్పక తినిపించాలి. ఇందులో ప్రొటీన్‌తోపాటు, పిండి పదార్థాలు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరం పెరుగుదలపై పాజిటివ్ ప్రభావాన్ని చూపుతుంది.




# లివర్ డ్యామేజ్ లక్షణాలు ఇవే..




లివర్ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం. బాడీలో జరిగే అన్ని పనుల్లో దీని సహకారం ఉంటుంది. ఇది శరీరంలోని మలినాలను బయటికి పంపిస్తుంది. అయితే కొన్ని కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అవుతుంది. కానీ డ్యామేజ్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఆలస్యంగా తెలియడం వల్ల అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ఆల్కహాల్ తాగేవారిలో లివర్ వ్యాధులు ఎక్కువగా వస్తాయనడంలో సందేహం లేదు. కానీ వైరల్ ఇన్ఫెక్షన్, ఊబకాయం, జన్యు కారణాల వల్ల కూడా లివర్ సమస్యలు ఏర్పడుతాయి. ఇలాంటి సందర్భంలో వాటిని ముందుగా గుర్తించడం అవసరం. అలాంటి వాటి గురించి ఈ రోజు తెలుసుకుందాం.

**మలం రంగులో మార్పు**

మలం మట్టి రంగులో మారితే లివర్ పనిచేయడం లేదని అర్థం. సిర్రోసిస్ వంటి వ్యాధులలో లివర్ వాపునకు గురవుతుంది. ఇది పొట్ట విస్తరణగా కారణమవుతుంది. పాదాలు, చీలమండల వాపు కూడా సంభవిస్తుంది. లివర్ వ్యాధి ఉన్న రోగులకు చర్మం కింద పిత్త లవణాలు పేరుకుపోవడం వల్ల నిరంతర దురద ఉంటుంది. ఈ దురద ఎక్కడైనా రావచ్చు కానీ అరచేతులు, అరికాళ్లలో ఎక్కువగా వస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించి లివర్ టెస్ట్ చేయించుకోవాలి.

**అలసట, బలహీనత**

నిరంతర అలసట, బలహీనత కాలేయ వ్యాధికి ప్రారంభ సంకేతాలు. ఇలాంటి సందర్భంలో వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. పొట్ట పైభాగంలో నొప్పి లివర్ వాపునకు సంకేతం. ఈ నొప్పి తేలికపాటి నుంచి తీవ్రంగా మారుతుంది. కొవ్వు పదార్థాలు తిన్న తర్వాత మరింత పెరుగుతుంది. లివర్ సమస్యల వల్ల మూత్రం రంగు మారుతుంది. ఈ స్థితిలో మూత్రం రంగు టీ రంగు లేదా గోధుమ రంగులోకి మారుతుంది.





## నితిన్ గడ్కరీతో చంద్రబాబు భేటీ

- అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటి కోసం వినతి
- అమరావతి – హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే కోసం కూడా..

**ఏపీ బ్యూరో:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఢిల్లీ టూర్ బిజీబిజీగా ముందుకు సాగుతోంది. రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలుసుకున్నారు. సోమవారం ఆయన మొదట నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.. రాజధాని అమరావతికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ, అమరావతి - హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, అమరావతి - రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ సహా రాష్ట్రంలోని పలు ఇతర జాతీయ రహదారుల గురించి చర్చించారు..

# రేపు లావోస్ పర్యటనకు ప్రధాని

- రెండ్రోజులపాటు కొనసాగనున్న టూర్



**నేషనల్ బ్యూరో:** ప్రధాని నరేంద్రమోడీ లావోస్ పర్యటనకు వెళ్లబోతున్నారు. రేపు, ఎల్లుండి (10, 11) తేదీల్లో ఆయన టూర్ కొనసాగనున్నది. ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా మోడీ 21వ ఆసియాన్ ఇండియా సమ్మిట్.. 19వ ఈస్ట్ ఏషియా సదస్సులో పాల్గొనున్నారు. ప్రస్తుతం ఆసియాన్ఇండియాకు లావోస్ అధ్యక్షతగా బాధ్యత వహిస్తుంది. ఈ సదస్సుల్లోనే భారత్ వివిధ దేశాలతో భాగస్వామ్య ప్రాంతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలపై చర్చించే ఛాన్స్ ఉందని విదేశాంగ మంత్రిత్వశాఖ చెప్పుకొచ్చింది. ఈ శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా నరేంద్ర మోడీ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక విషయాలకు సంబంధించిన సమావేశాల్లోనూ పాల్గొనున్నారు.

## వైద్యురాలి అత్యాచారం కేసులో కీలక పరిణామం

- 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది రాజీనామా
- జూనియర్ డాక్టర్ల ఆందోళనలకు సంఘీభావం
- మరింత తీవ్రరూపం దాలుస్తున్న ఉద్యమం



**నేషనల్ బ్యూరో:** కోల్ కతా వైద్యురాలి అత్యాచార ఘటనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తోంది. తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఆర్ జీకార్ ఆస్పత్రికి సంబంధించి 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది రిజైన్ చేశారు. వీరంతా జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనలకు సంఘీభావం ప్రకటించారు. ఆగస్టు 9న ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో జూనియర్ వైద్యురాలు హత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశాన్ని కుదిపేసింది. పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. ఇక ఆమెకు మద్దతుగా జూనియర్ వైద్యులు విధులు బహిష్కరించి ఆందోళనలు చేపడుతున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం 15 మంది సీనియర్ వైద్యులు జూడాల నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించగా.. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు.




## వినేశ్ ఫొగాట్.. విన్

### ఒలంపిక్స్ లో ఓడినా.. ఎన్నికల్లో విజయం

- ఫొగాట్ కు అభినందనల వెల్లువ

**నేషనల్ బ్యూరో:** వినేశ్ ఫొగాట్ హర్యానా రాష్ట్రంలోని జులానా నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఒలంపిక్స్ లో ఓడిన ఆమె.. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం విజయం సాధించారు. దీంతో ఆమెకు సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్ పై ఆమె ఆరువేల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. వినేశ్ విజయంపై రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ పోస్టు పెట్టారు. "విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు. ఇది జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు. అలాగే ఏదో మూడు నాలుగు స్థానాలు, పార్టీల మధ్య పోరు అసలే కాదు. ఈ పోరు బలమైన అణచివేత శక్తుల మధ్య జరిగింది. అందులో వినేశ్ గెలిచింది" అని ఆమె ఫొటోను షేర్ చేశారు.



## ఒమర్ అబ్దుల్లానే జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి

- నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా

**నేషనల్ బ్యూరో:** తన కుమారుడు ఓమర్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రి అని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా ప్రకటించారు. జమ్మూకశ్మీర్ లో ఎన్సీ కూటమి స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించిన విషయం తెలిసిందే. దీంతో తదుపరి ముఖ్యమంత్రి ఎవరు? అన్న విషయంపై ఓమర్ అబ్దుల్లా క్లారిటీ ఇచ్చారు. జమ్ముకశ్మీర్ లో మొత్తం 90 స్థానాలకు గాను.. ఎన్సీ కూటమి 49 స్థానాల్లో విజయం సాధించగా.. బీజేపీ 29, పీడీపీ3, ఇతరులు 9 స్థానాల్లో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడారు. కాగా, ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రిగా చేసిన విషయం తెలిసిందే.




## పల్లె పండగ సక్సెస్ చేయండి

- కలెక్టర్లకు సూచించిన డిప్యూటీ సీఎం

**ఏపీ బ్యూరో:** రాష్ట్రంలో ఈ నెల 14 నుంచి నిర్వహించబోయే 'పల్లె పండగ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పవన్ కల్యాణ్ మంగళవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుంచిన ఆయన.. వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడారు.. ఈ నెల 14వ తేదీ నుంచి రాష్టంలోని పంచాయతీల్లో నిర్వహించే 'పల్లె పండుగ' కార్యక్రమంపై కీలక సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు సత్వరమే మొదలుపెట్టాలని, కూటమి పాలన మొదలుపెట్టాక పంచాయతీలకు నిధుల సమస్య లేకుండా చేశామని ఇప్పటికే పవన్ కల్యాణ్ స్పష్టం చేసిన విషయం విదితమే.. పాలన మొదలైన తొలి వంద రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్. ద్వారా రూ.4500 కోట్లు నిధులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించినందున నిధుల సమస్య ఉత్పన్నం కాదన్నారు.

## వరద నష్టపరిహారంపై వైసీపీ విషప్రచారం

- 20 రోజుల్లోనే బాధితులకు సాయం చేశాం
- నష్టపోయిన ప్రతి ఒక్కరికి సాయం అందించాం
- టీడీపీ ఎమ్మెల్యేల ఆగ్రహం



**నేషనల్ బ్యూరో:** వరద నష్టపరిహారంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని టీడీపీ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితుల కోసం టీడీపీ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నదని చెప్పారు. కానీ వైసీపీ మాత్రం తప్పుడు ప్రచారం చేస్తోందని ఫైర్ అయ్యారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, బోడె ప్రసాద్ పాల్గొన్నారు. వరదలు వచ్చిన 1520 రోజుల్లోనే బాధితులకు ప్రభుత్వం పరిహారం పంపిణీ చేసిందని గద్దె రామ్మోహన్ అన్నారు. 98 శాతం మందికి సాయం అందిందని..సాంకేతిక కారణాలతో 2 శాతం మందికి అందలేదని చెప్పారు. త్వరలోనే వారికీ పరిహారం అందజేస్తామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ సాయం అందాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. పరిహారం అందలేదనే ఫిర్యాదులు బాధితుల నుంచి రాకూడదని అధికారులకు ఆయన స్పష్టం చేశారని చెప్పారు.




## మహిళల భద్రతకు పటిష్ఠ చట్టాలు తీసుకురావాలి

- ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య డిమాండ్

**కుక్కునూరు:** మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ఠ చట్టాలు తీసుకురావాలని ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య డిమాండ్ చేసింది. కుక్కునూరు మండలంలోని బండారిగూడెంలో మంగళవారం వంజం నందిని అధ్యక్షతన శాఖా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి వరకా శ్యామల, మన్నవ యామిని తదితరులు పాల్గొని ప్రసటించారు. ఈ సమావేశంలో మడివి సమిత, ముస్కి మంగ, ముస్కి సౌందర్య, వంజం, గంగ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అఘాయిత్యం అమానుషం

**ఏపీ బ్యూరో:** తన సొంతనియోజకవర్గమైన పిఠాపురంలో మైనర్ పై జరిగిన లైంగికదాడి ఘటనపై ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటన తనను ఎంతో కదిలించిందని చెప్పారు. ఆ సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చిందని, లేదంటే నిందితుడు తప్పించుకోవడానికి ఆస్కారం కలిగేదని అన్నారు. ఈ అమానుష చర్యను సభ్య సమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. 'ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించాను.' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



## ఇన్ స్టా సేవల్లో అంతరాయం

- లాగిన్, సర్వర్ కనెక్షన్ సమస్య

**నేషనల్ బ్యూరో:** మెటా ఆధీనంలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సాంకేతిక సమస్యల కారణంగా భారత్‌లో చాలా మంది వినియోగదారులు ఇన్‌స్టా సేవల్లో సమస్యలు ఎదుర్కొన్నారు. మంగళవారం ఉదయం 11:15 గంటల సమయంలో లాగిన్, సర్వర్ కనెక్షన్ వంటి సమస్యలు తలెత్తాయి. 64 శాతం కంటే ఎక్కువ మంది యూజర్లు యాప్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్యలు ఎదుర్కోగా.. 24 శాతం మంది సర్వర్ కనెక్షన్ ప్రాబ్లమ్‌ను నివేదించారు. తమకు కలిగిన అంతరాయాన్ని పలువురు యూజర్లు ఎక్స్ ద్వారా పంచుకున్నారు.

## మెహబూబా ముఫ్తీ కూతురు ఓటమి

- ఓటమిని అంగీకరించిన ఇల్తిజా ముఫ్తీ



**నేషనల్ బ్యూరో:** జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ కూతురు ఓటమి పాలయ్యారు. శ్రీగుఫ్వారా - బిజ్‌బెహరా నియోజకవర్గం నుంచి ఆమె పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అభ్యర్థి బషీర్ అహ్మద్ చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం ఆమె ఓటమిని అంగీకరిస్తూ ఓ ట్వీట్ చేశారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు.



## మోహిని అవతారంలో శ్రీవారు

**తిరుపతి:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన మంగళవారం స్వామి వారు విశ్వ సుందరి మోహిని రూపంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జె శ్యామలరావు, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్‌వో శ్రీధర్, ఇతర ముఖ్య అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు





# నాలుగో పెళ్లికి వనిత రెడీ

పెండ్లిల్లు చేసుకోవడం.. డివోర్స్ తీసుకోవడం వనిత విజయ్ కుమార్ కు వెరీ కామన్. ఇప్పటికే మూడు పెళ్లిల్లు పెటాకులు చేసుకున్న ఈ అమ్మడు.. తాజాగా నాలుగో పెళ్లికి రెడీ అయిపోతున్నదట. నాలుగో సారి ఎవరు బకరా కాబోతున్నారు? అంటూ కూడా కొందరు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. తాజాగా వనిత నాలుగో పెండ్లికి సంబంధించిన ఓ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మొదట ఆమె నటుడు ఆకాష్‌ను పెళ్లి చేసుకుంది. ఐదేళ్ల వైవాహిక బంధంలో ఇద్దరు పిల్లలు కూడా జన్మించారు. ఆ బంధం వీగిపోయింది. ఆ తర్వాత ఆనంద్ జయదర్శన్ అనే వ్యాపారవేత్తను పెళ్లాడింది. ఇతడితో కూడా ఐదేళ్లు కాపురం చేసి విడిపోయింది. ఆ తర్వాత ఫొటోగ్రాఫర్ పీటర్ పాల్ ను పెళ్లాడింది. 2020 జూన్ లో ఘనంగా పెళ్లి చేసుకుంది ఈ జంట. అయితే హనీమూన్ నుంచే వీళ్ల మధ్య అభిప్రాయబేధాలు తలెత్తాయి. పీటర్ పాల్ పచ్చి తాగుబోతు అనే విషయాన్ని దాచిపెట్టాడని వనిత ఆరోపించింది. హనీమూన్ టైమ్ తో గోవాలో తెగ తాగాడని, చెన్నై వచ్చేవరకు తాగుతూనే ఉన్నాని, ఇంట్లోకి తీసుకురావడానికి మనుషులు కావాల్సి వచ్చిందని వాపోయింది. ఆ వెంటనే పీటర్ కు దూరమైంది. అలా 3 పెళ్లిళ్లు పెటాకులు అవ్వడంతో జీవితంలో తోడు లేకుండా పోయింది. ఇన్నాళ్లకు వనిత విజయ్ కుమార్ కు తోడు దొరికినట్టు తెలుస్తోంది. అతడి పేరు రాబర్ట్. కోలీవుడ్ లో కొరియోగ్రాఫర్. గమ్మత్తైన విషయం ఏంటంటే.. పీటర్ పాల్ తో పెళ్లికి ముందు రాబర్ట్ తో వనిత డేటింగ్ లో ఉన్నట్టు ప్రచారం జరిగింది. కానీ అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తూ, పీటర్ ను పెళ్లి చేసుకుంది. మళ్లీ ఇన్నాళ్లకు రాబర్ట్ తెరపైకొచ్చాడు. ఒక వేళ వీళ్ల పెండ్లి నిజంగానే జరిగితే.. ఈ పెళ్లి ఎన్నిరోజులు ఉంటుంది? అన్నది వేచి చూడాలి.



# రీ రిలీజ్ లో దుమ్ములేపిన 'తుంబాడ్'.. భారీ కలెక్షన్లు

ప్రస్తుతం రీ రిలీజ్ ల ట్రెండ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే రీ రిలీజ్ అయిన తుంబాడ్ ఇప్పుడు భారీ కలెక్షన్లు కొల్లగొడుతోంది. ఆరేళ్ల తర్వాత రిరిలీజ్ అయిన ఈ మూవీ అదిరిపోయే రికార్డులు నెలకొల్పింది. 'తుంబాడ్' రూ.31కోట్లకు (నెట్) పైగా వసూళ్లు రాబట్టింది. మొదటి సారి విడుదలై రాబట్టిన కలెక్షన్స్‌తో పోలిస్తే, ఇది ఏకంగా మూడింతలు కావడం గమనార్హమని సినీ ట్రేడింగ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకూ దాదాపు 1.25కోట్లకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సెప్టెంబరు 13న మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'తుంబాడ్' మొదటి వారం ఏకంగా రూ.13.44కోట్లు వసూలు చేసింది. ఆ ఊపును కొనసాగిస్తూ రెండో వారం రూ.12.26కోట్లు రాబట్టింది. మూడో వారంలో రూ.4.70 కోట్లు, నాలుగో వారంలో 1.25కోట్లు వసూలు చేయగా మొత్తం రూ.31.65కోట్లు (నెట్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి.





# ధనుష్ .. ఐశ్వర్య మళ్లీ కలవబోతున్నారా?

## విడాకుల కేసులో కొత్త ట్విస్ట్ !

కోలివుడ్ స్టార్ హీరో ధనుష్.. ఐశ్వర్య దంపతులు తాము విడిపోతున్నట్టు గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిద్దరి డైవర్స్ కేసుకు సంబంధించి ఈ ఇయర్ ఏప్రిల్ లోనే నోటీసులు జారీ అయ్యాయి. అక్టోబర్ 7న వీరు విచారణ హాజరు కావాల్సి ఉంది. కానీ ధనుష్, ఐశ్వర్య ఇద్దరూ కోర్టుకు హాజరు కాలేదు. దీంతో రకరకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీళ్ల విడాకుల విషయంలో ఏమైనా వెనక్కి తగ్గారా? అన్న డౌట్స్ వస్తున్నాయి. ఈ మేరకు తమిళ మీడియా కొన్ని కథనాలు రాసుకొచ్చింది. మళ్లీ ఇద్దరు కలిసి ఉండే అవకాశం ఏమైనా ఉందా అనే టాక్ వినిపిస్తుంది. ఐతే డైవర్స్ కేసు కోర్ట్ లో ఉండగా దానితో ఎలాంటి సంబంధం లేకుండా ధనుష్ వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్నారు. మరోపక్క ఐశ్వర్య కూడా సినిమా ప్రొడక్షన్ లో బిజీగా మారింది. ధనుష్, ఐశ్వర్య డైవర్స్ మ్యాటర్ కంప్లీట్ గా వారి పర్సనల్ మ్యాటరే ఐనా ఈ ఇష్యూ సోషల్ మీడియాలో హడావిడి చేయడం విశేషం. ధనుష్ తో ఐశ్వర్య డైవర్స్ వెనక రీజన్ ఒక

# ఫస్ట్ హాఫ్ లాక్ డ్ .. పుష్ప ది రైజింగ్ పై క్రేజీ అప్ డేట్

పుష్ప ది రైజింగ్ పై ఓ రేంజ్ లో అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అసలు ఈ మూవీకి సంబంధించి ఏ చిన్న అప్ డేట్ వచ్చినా ప్రేక్షకులు, ముఖ్యంగా బన్నీ ఫ్యాన్స్ ఇంట్రెస్టింగ్ గా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 06న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఫస్ట్ ఆఫ్ ఎడిటింగ్ పని అయిపోయి లాక్ అయినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని తెలుపుతూ.. లాక్డ్ & లోడెడ్ అంటూ కొత్త పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ షూటింగ్ జరుపుకుంటుంది ఈ చిత్రం. ఇక క్లైమాక్స్ అనంతరం శరవేగంగా రెండో భాగం పోస్ట్ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేయబోతున్నట్లు తెలిపింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుండగా ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ, జగదీశ్ ప్రతాప్, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రూ.500 కోట్ల భారీ బడ్జెట్ తో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.





# సుధీర్ బాబూ.. అంత రిస్క్ అవసరమా?

ఇండస్ట్రీలో ట్యాలెంట్ తో సంబంధం లేదు. సక్సెస్ అయితేనే చాన్స్ లు వస్తాయి. అందుకే అంతా వీటి వెంట పడతారు. ప్రేక్షకులను మెప్పించేలా వైవిధ్యభరితమైన సినిమాలు చేస్తున్నాడు సుధీర్ బాబు. 2018లో వచ్చిన 'సమ్మోహనం' తర్వాత అతను చేసిన సినిమాలు అన్నీ ఫ్లాప్ అయ్యాయి. నాని 25వ సినిమాలో సెకండ్ హీరోగా చేసినా.. అది కూడా సుధీర్ బాబుకి మంచి ఫలితాన్ని ఇవ్వలేదు. ఎన్నో ఆశలు పెట్టుకుని చేసిన 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' డిజాస్టర్ అవ్వగా, 'హంట్' చిత్రం సుధీర్ బాబు పై విమర్శలు కురిసేలా చేసింది. మరికొద్ది రోజుల్లో 'మా నాన్న సూపర్ హీరో' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమా టీజర్, ట్రైలర్స్.. ప్రేక్షకులకి కొత్త ఫీలింగ్ ను కలిగించాయి. దీనికి హిట్ టాక్ వచ్చినా బాక్సాఫీస్ వద్ద గట్టెక్కడం కూడా కష్టమే. ఎందుకంటే రజినీకాంత్ , గోపీచంద్ వంటి హీరోల సినిమాలు పోటీగా రిలీజ్ అవుతున్నాయి. సరే ఈ విషయాలు పక్కన పెట్టేస్తే.. సుధీర్ బాబు ప్రస్తుతం 'జటాధర' అనే పాన్ ఇండియా సినిమాలో

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.